
ప్రేమ్స్ కంబైన్స్
ప్రయాణంలో
పదనిసలు

నటీనటులు :

రామకృష్ణ, జయచిత్ర, నరశింహరాజు, మాధవి, పద్మనాభం, విజయవాణి, నగేష్, జయమాలిని

సారథి, ఝాన్సీ, అప్పారావు (స్నేహం) కల్పనారాయ్, మిక్కిలినేని, కాకరాల,

పి. జె. శర్మ, కె. కె. శర్మ, కాకినాడ అప్పారావు

మరియు

నటశేఖర : **సత్యనారాయణ**

అతిథి నటులు :

రావు గోపాలరావు, ప్రభాకరరెడ్డి, పండరీభాయి

నిర్మాత :
బి. శంకరరావు

నిర్వహణ :
ఎస్. అన్నారావు

స్క్రీన్‌ప్లే అండ్ దర్శకత్వం
ఎమ్. ఎస్. కోటారెడ్డి

కథా సంగ్రహం ....

అనకాపల్లి స్టేషనులో విజయవాడవైపు వెళ్ళేరైలు ఆగివుంది. శాంతి అనే అమ్మాయి పరిగెత్తుకుంటు వచ్చి రైలు ఎక్కింది. రైలు బయలుదేరింది. ఆ రైలులో రకరకాల మన స్తత్వాలతో రకరకాల పనులమీద ఎంతోమంది ప్రయాణం చేస్తున్నారు.

అన్నవరంస్టేషనులో స్టేషనుమాష్టారుసత్యనారాయణ ఫోన్ అందుకున్నాడు. రైలు వస్తుందని చెప్పి అసిస్టెంట్ పాండును పిలిచి గంట కొట్టమన్నాడు. రైలువచ్చి స్టేషనులో ఆగింది. స్టేషను మాస్టరు సత్యనారాయణకు పిఠాపురం వద్ద వెళుతున్నబండి పట్టాలు తప్పిందని ఫోన్ వచ్చింది. దాంతో ఆ బండిని అక్కడే ఆపి ప్రయాణికులను దిగమని వెయిటింగ్ హాలులో కూర్చోమని చెప్పమని పాండుతో స్టేషను మాస్టరు చెప్పేడు. తరువాత మరొక రైలు వస్తుందని స్టేషను మాస్టరుకు ఫోను వచ్చింది. ఆ వస్తున్న రైలులో బిడ్డతో ప్రయాణం చేస్తున్న రాధ అనే అమ్మాయి ఆత్మహత్య చేసుకోబోతుంటే ఒక సిస్టరు రక్షించింది. రాధ తన జీవితంలో ఏ కన్య చేయకూడని పని చేశానని దాని ఫలితమే తల్లినైనానని తన కథ చెప్పింది. ఆవిడ రాధకు ధైర్యంచెప్పి ఇంటికి పంపింది.

శాంతి రైలు బయలుదేరటానికి ఇంకా ఆలస్యమవుతుందని తెలిసి స్టేషను మాస్టరు దగ్గరకువెళ్ళి ఒక కారు ఏర్పాటు చేయమని అడిగింది. సరే అన్నాడు. శాంతి ప్లాట్‌ఫారమ్ బెంచిమీద కూర్చుని గతంలోకి ఆలోచించింది శాంతికి స్టేషను మాస్టరు ఆమె తండ్రికి ఫోన్ చేశానని చెప్పాడు. శాంతి తండ్రి వస్తాడని అచటనుండి పారిపోయింది. దారిలో కనబడ్డ కారులను ఆపటానికి ప్రయత్నించింది. ఒక కారు ఆగింది. అందులో ఉన్న వ్యక్తినిచూసి భయపడి పరిగెత్తింది. అతడు వెంటబడ్డాడు. శా[illegible]రి గెత్తుతూ స్టేషను మాస్టరు ఇంట్లోకి వెళ్ళి [illegible] వేసింది.

ఆ తరువాత ఏమైయినది వెండితెరపై చూడండి !

● పాటలు ●

పాట 1 రచన : గోపి

పాడినవారు : యస్. పి. బాలసుబ్రమణ్యం

ప్రయాణం – ప్రయాణం
ఈ లోకానికి రావడమే తొలి ప్రయాణం
పై లోకానికి పోవడమే తుది ప్రయాణం
మధ్యన ఉండే జీవితమంతా
మనిషికి తప్పదు ప్రయాణం ॥ప్రయాణం॥

రం తెలియని తీరం వరకు
[illegible] రుగుల ప్రయాణం
కాలం ఆగేవరకు
తప్పని ప్రయాణం ॥ప్రయాణం॥

* * *

పాట 4

కన్నవారే కన్నెపిల్లకు కావలివారు
ఒక మగవాడే కన్నె బ్రతుకున దోపిడిదారు
జీవితమే ఒక స్వర్గం నడిపే తోడు దొరికితే
కన్నీరే నడిపిస్తుంది దారి తప్పితే ॥ఈ లోకానికి॥

* * *

పాట 7

తమ పయనం ముగిసినవారు దిగిపోతారూ
మమత పెంచుకున్నవారు ఏమౌతారూ....

ఏ ఒక్కరికోసం అగదు బ్రతుకు అనే బండి
ఏడుస్తారెందుకో మనుషులు పట్టని తెలుసుండి
॥ప్రయాణం॥

పాట 2 రచన : గోపి

పాడినవారు : యస్. పి. బాలసుబ్రమణ్యం

బొనన్నా కాదన్నా
రమ్మన్నా పొమ్మన్నా
నీ కోసం పడి చస్తా నేను
నీ కళ్ళు నీ ఒళ్ళు
నా కాళ్ళకు సంకెళ్ళు
జయమాలినీ – నీ భక్తుణ్ణి నేను
నువ్వు నాకేమో హేమమాలిని
నేను నీకేమో ధర్మేంద్రని ॥బొనన్నా॥

నీ కాలు చెయ్యి ఊరుకోదు ఒక్కనిముషము
అవి నడుము కాదు తిరుగుతున్న చల్లకవ్వము
నీ ఒంటిపైన ఏ వేళ పైట నిలవదు
అది చూసినపుడు నాకేమో ఊపిరాడదు ॥బొనన్నా॥

కాలేజీ కుర్రాళ్ళకు నీవే గురువు
తెలుగునాట గోడలపై బొమ్మల కొలువు –
నీ బొమ్మల కొలువు
నా లాగే మనసువిప్పి చెబుతారొకరు
లోలోపల కోరికతో ఛస్తారొకరు ॥బొనన్నా॥

పాట 3 రచన : సి. నారాయణరెడ్డి

పాడినవారు : రామకృష్ణ, పి. సుశీల

అతడు : పైరగాలి పయసు – పదహారే ఎపుడూ పదహారే
చందమామ సొగసు – జలతారే జలతారే

ఆమె : ఆ గాలిలో చెలిమనసే చిగు
ఆ వెన్నెలలో తొలివలపే క
॥పల్లవి॥

అతడు : నింగిని వదలి మెరుపుతీగ నేలకు దిగుతున్నదా
తీగను విడిచి లేత గులాబీ సాగివస్తున్నదా

ఆమె : మబ్బును వదలి మెరుపుంటుందా
తీగను విడిచి పువ్వుంటుందా
నీవు లేనిదే నేనుంటానా – నే నుంటానా....
॥పల్లవి॥

ఆమె : నీ గొంతుకలో రాగంపుడితే నా మనసే కోయిల
నీ యదలోన గిలిగింతే నా బ్రతుకే ఊయల

ఆతడు : ఏటికి నీటికి కుదిరిన బంధం
గాలికి తావికి కలిసిన బంధం
మన ఇరువురిని కలిపిన బంధం ఈ అనుబంధం
॥పల్లవి॥

పాట 5 రచన : సి. నారాయణరెడ్డి

పాడినవారు ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం, పి. సుశీల

అతడు : తొలకరి సొగసరి రావే
జిలిబిలి వలపులు నీవే
మల్లెలా తెల్లగా నవ్వుతూ
జల్లులా చల్లగా సాగుతూ ॥తొలకరి॥

ఆమె : నా నీలికలలే గాలి అలలై తేలిపోతున్నాయి
నాలోని మరులే మూగవిరులై ఊగిపోతున్నాయి

అతడు : కలలైనా అలలైనా కదులుతుంటేనే అందం
విరులైనా మరులైనా విచ్చుకుంటేనే అందం
॥తొలకరి॥

అతడు : నీ వాలుచూపే వాడి తూపై నన్ను వెంటాడింది
నీ మేని విరుపే లేతమెరుపై నన్ను వెంటాడింది

ఆమె : వేపైనా ఆపైనా పోటీగా సాగాలి
గెలుస్తూ ఓడాలి ఓడుతూ గెలవాలి ॥తొలకరి॥

పాట 6 రచన : కోసరాజు

పాడినవారు : రామకృష్ణ, ఎస్. పి. బాలసుబ్రమణ్యం

భాగవతార్ : ఏమను కున్నావూ ఓయ్ ఏమను కున్నావూ
పప్పు దప్పళం కొట్టుట కాదు
పంచాంగం వల్లించుట కాదు
శాస్త్రీ నన్నే మనుకున్నావూ....

అంజి : ఎవరను కున్నావూ నన్నూ ఎవరనుకున్నావూ
గబ-గబ- లబ-లబ .... గబ-గబ .... లబలబ
ఓంద్రపెట్టి గాండ్రిస్తున్నావు - ఎవరనుకున్నావూ

భాగవతార్ : ఘంటసాల నా గాత్రము చూచీ
కాశ్మీర్ శాలువ కప్పించాడు
అరియక్కుడి నా స్వరముకు మెచ్చి
వెండి మెడల్సు వేయించాడు
చవటవు, ఖంఠవు, నాతో సరికావు

అంజి : చిత్తూరి నాగయ్య నా మంత్రాలకు
సర్టిఫికేట్టు వ్రాసిచ్చాడు
ముహూర్తాలు నే పెట్టకపోతే
సినిమా ఏదీ రిలీజు కాదు
అవును సినిమా శాస్త్రిని
నన్నే ఎదిరిస్తున్నావా

ఎవరనుకున్నావూ - నన్ను ఎవరనుకున్నావూ

సాంకేతిక నిపుణులు

మాటలు : జంధ్యాల
పాటలు : సి. నారాయణరెడ్డి, గోపి, కొసరాజు
సంగీతం : శంకర్ - గణేష్
నేపథ్యగానం : ఎస్. పి. బాలసుబ్రమణ్యం, పి. సుశీల, రామక్రిష్ణ, రమోలా
నృత్యం : రాజు - శేషు
కళ : భాస్కరరాజు
డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీ : పి. యస్. ప్రకాష్
కూర్పు : కె. బాలు
పబ్లిసిటీ డిజైన్స్ : గంగాధర్
ప్రెస్ పబ్లిసిటీ : శ్రీనివాస్
పబ్లిసిటీ : అసోసియేటెడ్ ఎడ్వర్టైజర్స్ విజయవాడ-3.

అవుట్‌డోర్ యూనిట్ : శారదా ఎంటర్‌ప్రైజెస్ మద్రాసు-17.
లేబరేటరీ : శ్రీ సారథి స్టుడియోస్ (ప్రై) లిమిటెడ్, హైదారాబాద్
స్టిల్స్ : మోహన్‌జీ - జగన్
దుస్తులు : ఎ. రాజు
మేకప్ : సురేష్ - రమేష్
ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ : ప్రకాష్
ప్రొడక్షన్ మేనేజర్ : ఆర్. నాగేశ్వరరావు
ఆఫీసు మేనేజర్ : వెల్లంకి చలపతిరావు
ఆఫీసు ఎకౌంటెంట్సు : కె. యస్. యన్. మూర్తి, యన్. వి. పి. శాస్త్రి, ఎన్. బాబురావు

ఆంధ్ర : శ్రీ బాలాజీ రిలీజ్
విశాఖ, శ్రీకాకుళం జిల్లాలు : శ్రీ లక్ష్మీనరసింహ పిక్చర్స్
సీడెడ్ : [illegible] ఫిలిం ఎక్స్చేంజి
నైజాం : శ్రీ విజయలక్ష్మి పిక్చర్స్